నిరుపేద కుటుంబానికి అండగా పూర్ణచారి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

రూ.1 లక్ష వరకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 138 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 15 మే 2026


# నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నీట్–యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల మిగతా2లో...

# కేరళ సీఎంగా వీడీ సతీశన్..

- ఎట్టకేలకు ప్రకటించిన కాంగ్రెస్
- 10 రోజుల ఉత్కంఠకు తెర
- 18న ప్రమాణ స్వీకారం
- వేణుగోపాల్ వర్గం అసంతృప్తి



**న్యూఢిల్లీ,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును కాంగ్రెస్ పార్టీ గురువారం ప్రకటించింది. దీంతో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠ, ఊహాగానాలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సతీశన్ ఎంపికను ఏఐసీసీ కేరళ ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ, రాష్ట్రం కోసం పార్టీ నియమించిన కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. సతీశన్ ఈ నెల 18న మిగతా2లో...

## అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీల్లో వర్షాలు

- 16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం



**విశాఖపట్నం,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నైరుతి బంగాళాఖాతం– పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. మిగతా2లో...

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ

- జాబితాలో ఉభయ తెలుగు రాష్ట్రాలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన




# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

- రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం
- జొన్న, మక్కలను రాష్ట్ర ప్రభుత్వమే కొంటోంది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కేందప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రైతులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. దళారుల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మొక్కజొన్న, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. కొనుగోళ్లతో రాష్ట్రంపై రూ.4 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కరం చేశారు. మంత్రిగా నలభై సంవత్సరాలు పూర్తి అయిన మిగతా2లో...




## చివరిగింజ వరకు కొంటాం

- మంత్రి ఉత్తమ్ హామీ
- పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన


**ఖమ్మం,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, మిగతా2లో...

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

- కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు




**హైదరాబాద్,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం మిగతా2లో...



## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

- వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు
- బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

**హైదరాబాద్,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై హైదరాబాద్?లోని పేట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం భగీరథ్ హైకోర్టును ఆశ్రయించాడు. గురువారం (మే 14) హైకోర్టులో ఈ పిటిషన్?పై విచారణ జరగగా.. భగీరథ్ తరుపున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనాలు విన్న న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్?పై శుక్రవారం (మే 15) విచారణ మిగతా2లో...


## ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

- ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్ పరీక్షలు
- మార్పులకు సిద్ధం అవుతున్న బోర్డు




**హైదరాబాద్,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంటర్ విద్యా విధానంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి కీలక మార్పులు చేపట్టేందుకు సిద్ధమైంది. 2026–27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసింది. కొత్త విధానంలో సైన్స్, మ్యాథ్స్, భాషా విభాగాల్లో పరీక్షల సరళి, మార్కుల విధానం, ప్రాక్టికల్స్ నిర్వహణలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో మాత్రమే ప్రాక్టికల్స్ నిర్వహించగా, కొత్త విధానంలో ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టనున్నారు. మిగతా2లో...

## తాగునీటి పంపకాలపై కెఆర్ఎంబి ఉత్తర్వులు



**హైదరాబాద్,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో తాగునీటి పంపకాలపై కృష్ణానది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగునీటి అవసరాలపై సమాలోచనలు చేసిన కెఆర్ఎంబి త్రిసభ్య కమిటీ ప్రస్తుత జలాశయాల్లో ఉన్న నిల్వలను, రెండు రాష్ట్రాల అవసరాలు, ఇప్పటికే జరిగిన వినియోగం మిగతా2లో...

# నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడం బాధాకర మన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రా లుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డికేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రు లకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

# ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. కొత్త విధానం ప్రకారం.. ఇంటర్ ఫస్టియర్‌లో, సెకండియర్‌లో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనుంది. దీంతో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మ్యాథమేటిక్స్ బోధనలోనూ కీలక మార్పులు తీసుకురానుంది. సంప్రదాయ పద్ధతికి బదులుగా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను అమలు చేయనుంది. దీంతో విద్యార్థులు సూత్రాలను అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యనభ్యసించడం వంటి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ్ర÷నైల్ పరీక్ష నిర్వహిస్తుండగా, కొత్త విధానంలో దాన్ని 60 మార్కులకు తగ్గించనుంది. అదేవిధంగా యాక్టివిటీలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ప్రాధాన్యం పెంచే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఇంటర్ పరీక్షలు 100 మార్కులకు నిర్వహించగా, ఇకపై వాటిని 80 మార్కులకు నిర్వహించనున్నట్లు సమాచారం. మిగిలిన మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రాక్టికల్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా కేటాయించే అవకాశం ఉంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ వంటి భాషా విభాగాల్లో 20 మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయించనుంది. ఇందులో ప్రాజెక్టులు సెమినార్లు, అసైన్‌మెంట్లు, క్లాస్‌రూమ్ పనితీరు ఆధారంగా మార్కులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంతమేర తగ్గే అవకాశం ఉందని విద్యా నిపుణులు భావిస్తున్నారు. ఒక్క ్ర÷నైల్ పరీక్ష ఆధారంగా కాకుండా, ఏడాది పొడవునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి రానుంది. ఈ సంస్కరణలు జాతీయ విద్యా విధానం(ఔఇఖ)కు అనుగుణంగా తీసుకువస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా విద్యా నిపుణులు పేర్కొంటున్నారు. ఇంటర్ విద్యా విధానంలో వస్తున్న ఈ మార్పులు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా తుమ్మలను సత్కరించారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మంత్రి తుమ్మల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పది ఉమ్మడి జిల్లాల పామాయిల్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పెరిగిన సాగు వ్యయాలకు ఎంఎస్‌పి సరిపోవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. వరి ఎంఎస్‌పిని కేవలం 72శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచిందని దుయ్యబట్టారు. మొక్కజొన్న పైనా మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. 10శాతం పెంపుతో రైతులకు న్యాయం జరగదని తెలిపారు. మద్దతు ధరలు కనీసం 30 నుంచి 40 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పి ప్రకటించడం కాదని.. కొనుగోలు చేయడమే ముఖ్యమని తెలిపారు. ప్రతి పంటలో 75శాతం దిగుబడిని కేంద్రం కొనాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, జొన్నలను ఖాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. పత్తి, వేరుశనగ, సోయాబీన్ ఓ-ూఖలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం పెంచే సంకల్పం కేంద్రానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగుకు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చానని ప్రస్తావించారు. అకాల వర్షాలతో ధాన్యం, మొక్కజొన్న రైతులు కష్టాలు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఆ సమస్యలు చూసిన వారు పామాయిల్ సాగు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రం సహకరించకున్నా మద్దతు ధరకు పంటలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతాంగం కోసం ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెట్టామని తెలిపారు. ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగాలు దక్కేలా చంద్రబాబు జీఓ నంబర్ -3 తీసుకువచ్చారని ప్రస్తావించారు. నలభై ఏళ్ల క్రితం రైతాంగం కష్టాలు ఈ తరం వారికి లేవని చెప్పుకొచ్చారు. మారిన కాలానుగుణంగా అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాలు, కోతుల బెడద, చీడ పీడలు లేకుండా పామాయిల్ సాగు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పోటీ పడ్డా ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటకే ఇచ్చారని ప్రస్తావించారు. హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట ఉందని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కళాశాలకు తోడు ఉద్యాన కళాశాల అశ్వారావుపేట కు మణిహారమని ఉద్ఘాటించారు. చంద్రబాబు హెలికాప్టర్ నుంచి చూసి అశ్వారావుపేట పచ్చదనంపై ఆశ్చర్య పోయారని తెలిపారు. లక్షలాది రైతుల తలరాత మారేలా పామాయిల్ సాగు విస్తరణ చేసే అవకాశం భగవంతుడు తనకు ఇచ్చారని తెలిపారు. ఎన్ని పదవులు చేశామని కాదని.. ముందు తరాలకు మేలు చేసేలా తన రాజకీయ ప్రస్థానం ఉంటుందని ఉద్ఘాటించారు. మంత్రిగా నలభై ఏళ్ల ప్రస్థానంలో భద్రాద్రి శ్రీ రాముడు దయవల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని చెప్పుకొచ్చారు.

# అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీమాల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండ మాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకా శం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగా ళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువా రం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమో దైనట్టు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరింది.



## డైవర్షన్ రాజకీయం షురూ.. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు..!

**హైదరాబాద్,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ అరెస్ట్‌కు డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసింది. బండి భగీరథ్‌పై 'పోక్సో' కేసు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ సర్కార్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు పంపింది. పస లేని ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి కోర్టు సమన్లు ఇచ్చింది. జూలై 31న విచారణకు హాజరవ్వాలని స్పష్టం చేసింది.

## ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

### - అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** 2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వివిధ శాఖలపై గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఓన్ రెవెన్యూస్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే... 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ.33,679 కోట్లు, గనుల శాఖ నుంచి రూ. 10,300 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం వృద్ధి నమోదైందని సీఎం వివరించారు.

2026-27 ఆర్థిక సంవత్స రానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని వెల్లడించారు.

గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వ శాఖలు చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల అధికారులు హాజరయ్యారు.

# కేరళ సీఎంగా వీడీ సతీశన్..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం వీడీ సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల పోటీపడ్డారు. ఈ సందర్భంగా సతీశన్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించడంలో ఏఐసీసీ యత్నాలను సమన్వయం చేసి పార్టీ కార్యకలాపాలన్నింటికీ మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రచార కమిటీ చైర్మన్‌గా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రమేశ్ చెన్నితలకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ విజయంలో పోషించిన పాత్రను ప్రస్తుతిస్తూ ఆయన నా నాయకుడు కూడా అని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని సాధించడంలో సహాయపడిన లక్షలాదిమంది పార్టీ కార్యకర్తలకు, యూడీఎఫ్ సంకీర్ణ భాగస్వాములకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ నాయకుడిని సీఎంగా ప్రకటించకపోవడంపై కేసీ వేణుగోపాల్ వర్గీయులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దాదాపు 40 నిమిషాలపాటు సమావేశమైన మరుసటి రోజు కేరళ ముఖ్యమంత్రి ప్రకటన వెలువడింది. పార్టీ అధిష్టాన వర్గం చర్చలు పూర్తి చేసినట్లు బుధవారం కాంగ్రెస్ ప్రకటించింది. మే 4న కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 140 స్థానాలకు గాను 102 స్థానాలను కైవసం చేసుకున్నప్పటి నుంచి కేరళ తదుపరి ముఖ్యమంత్రిపై నిర్ణయం పెండింగ్‌లో ఉంది. పార్టీ పరిశీలకులు మాకెన్, వాస్నిక్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలసి వారి అభిప్రాయాలను సేకరించిన తర్వాత కూడా రోజుల తరబడి అనిశ్చితి కొనసాగడంతో పార్టీ కేంద్ర నాయకత్వం విస్తృత సంప్రదింపులు జరిపింది. పార్టీ నాయకత్వం ఆ పదవికి పోటీపడుతున్న ముగ్గురు ప్రధాన అభ్యర్థులతోపాటు కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌తో కూడా చర్చలు జరిపింది. సతీశన్, వేణుగోపాల్, చెన్నితలకు మద్దతు ఇచ్చే వర్గాల మధ్య అంతర్గత పోటీ కారణంగా కేరళలో కాంగ్రెస్ విజయం మరుగున పడింది. ముఖ్యమంత్రి పేరును ప్రకటించడంలో జరుగుతున్న జాప్యం పార్టీ కార్యకర్తలతోపాటు సంకీర్ణ భాగస్వామ్య పక్షాలలో కూడా ఆందోళన రేకెత్తించింది.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ

**న్యూఢిల్లీ,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర్' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా-నగర్ హవేలి- దమన్-దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ 'సర్' పక్రియ నిర్వహించనున్నారు. కాగా, 'సర్' మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది. మే 30 నుంచి అక్టోబర్ 14 వరకు 'సర్' మూడో దశ పక్రియ జరుగుతుందని పేర్కొంది. జూలై 5 నుంచి అక్టోబర్ 21 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాల ప్రచురణ కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.

# తాగునీటి పంపకాలపై కెఆర్ఎంబి ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులను ఖరారు చేసింది. మిగిలిన వేసవి కాలానికి సంబంధించి నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి తాగునీటి విడుదలపై ప్రధానంగా చర్చించింది. తాజాగా నీటి కేటాయింపులపై కృష్ణా యాజమాన్య బోర్డు తెలుగు రాష్ట్రాలకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు 15వ తేదీ వరకు కేటాయింపులు జరపాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. మొత్తం కేటాయింపులు 31 టిఎంసీలు కాగా, తెలంగాణకు నాగార్జునసాగర్ నుంచి 16 టిఎంసీలు, శ్రీశైలం నుంచి 4.5 టిఎంసీలు కలిపి మొత్తం 21 టిఎంసీలు, ఎపికి సాగర్ నుంచి 10 టిఎంసీల నీటిని విడుదల చేయాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ప్రస్తుతం వేసవి తీవ్రతను పరిగణలోకి తీసుకున్న బోర్డు ఈ నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వాడాలని, సాగునీటికి మళ్లించకూడదని కెఆర్ఎంబి సూచించింది. శ్రీశైలం రిజర్వాయర్‌లో 810 అడుగుల వరకు అందుబాటులో ఉన్న నీటిని తెలంగాణ వాడుకోవచ్చని కెఆర్ఎంబి పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల తాగునీటి అవసరాల కోసం ఈ నీటిని కేటాయించాలని కెఆర్ఎంబిని గతంలో కోరింది.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

చేపడతామని పేర్కొంది. బాధితురాలు పుట్టిన రోజు డేట్స్?పై, గతంలో రాష్ డ్రైవింగ్ కేసులో అమ్మాయి మేజర్ అని పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్ షీట్ పట్ల పోలీసులు విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది. నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. అయితే, ముందస్తు బెయిల్ వచ్చే వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని భగీరథ్ తరుపు లాయర్ కోరగా.. మధ్యంతర బెయిల్‌పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

# కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# చివరిగింజ వరకు కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.



# పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల ప్రారంభం

**పరకాల, రూరల్ మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని, వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. హైబోత్‌పల్లి, వెంకటాపూర్, నాగారం, అలియాబాద్, వేల్లంపల్లి, పులిగిల్ల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కేంద్రాలను పోచంపల్లి ఫౌండేషన్ నిర్వాహకులు చందా కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా నడికూడ మండల మాజీ వైస్ ఎంపీపీ, పోచంపల్లి ఫౌండేషన్ నిర్వాహకులు చందా కుమార్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కేవలం కుట్టుపనికే పరిమితం కాకుండా ఆధునిక డిజైన్లు, గార్మెంట్ మేకింగ్‌లో ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు




అవసరమైన బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. మహిళలు ఇంటి వద్దే ఉంటూ గౌరవప్రదమైన ఆదాయం సంపాదించేందుకు ఈ శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ కుమార్, కొక్కిరాల రాకేష్ రావు, సమన్వయ సమితి సభ్యులు చింతిరెడ్డి సంబరెడ్డి, నందికొండ గణపతి రెడ్డి, నందికొండ జైపాల్ రెడ్డి, PACS మాజీ చైర్మన్ గుండెబోయిన నాగయ్య, సురేందర్ రావు, కోరే రమేష్, ఆముదాలపెల్లి అశోక్, గంట సమ్మిరెడ్డి పాల్గొన్నారు. అలాగే హైబోత్‌పల్లి సర్పంచ్ కాసాగాని సంపత్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ విద్యాసాగర్ రావు–చంద్రకళ, నాగారం గ్రామ సర్పంచ్ ఏరుకొండ రమాదేవి–శ్రీనివాస్, పులిగిల్ల సర్పంచ్ ఇనుగాల ఐలయ్య, అలియాబాద్ గ్రామ సర్పంచ్ శాతరాసి సనత్, వేల్లంపల్లి మాజీ సర్పంచ్ గంట విజయ, పాలకుర్తి సదానందం, నల్ల రాజిరెడ్డి, BRSV హనుమకొండ జిల్లా మాజీ కోఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, జిల్లా యువజన నాయకులు ఇంగిలి వీరేష్ రావు, రామంచ రాజు, పిట్ట సునీల్, బండి వెంకటేష్‌తో పాటు వివిధ గ్రామాల వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాల్లో కేజీసీఏ విజయాల వెల్లడి..

**హనుమకొండ : మే 14, (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యా వారోత్సవాల'లో భాగంగా జరిగిన తల్లిదండ్రులు–విద్యార్థులు–ఉపాధ్యాయుల సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ సంస్థ సాధించిన విజయాలు, సౌకర్యాలు మరియు విద్యార్థుల అవకాశాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర కళాశాలల విద్యా కమిషనర్ (CCE), హైదరాబాద్ వారి 'ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక' చొరవతో నిర్వహిస్తున్న 'విద్యా వారోత్సవాల'లో భాగంగా, హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్), ఈరోజు మధ్యాహ్నం 12:00 గంటలకు కళాశాల సెమినార్ హాల్‌లో తల్లిదండ్రులు–విద్యార్థులు–ఉపాధ్యాయుల సమావేశం మరియు పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. డాక్టర్ ఎన్. రమేష్ చంద్ర శ్రీకాంత్ స్వాగతో పన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆయన తల్లిదండ్రులు– ఉపాధ్యాయుల సమావేశం యొక్క లక్ష్యాలను వివరించి, విద్యార్థుల అభివృద్ధిలో సమిష్టి కృషి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ తన స్ఫూర్తిదాయకమైన, సవివరమైన ప్రసంగంలో, కళాశాల సాధించిన విజయాలపై సమగ్ర నివేదికను సమర్పించి, విద్యార్థులకు అందుబాటులో ఉన్న అద్భుతమైన సౌకర్యాలు మరియు అవకాశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఇంటర్న్‌షిప్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫర్‌లతో కూడిన వివిధ ఏఈడీపీ కోర్సులు, స్కాలర్‌షిప్‌ల రీయింబర్స్‌మెంట్, హాస్టళ్లలో కేజీసీఏ విద్యార్థులకు



మొదటి ప్రాధాన్యత కేటాయింపు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, టీఎస్‌కేసీ మరియు ప్లేస్‌మెంట్ సెల్, స్వయం మూక్స్ ప్లాట్‌ఫారమ్‌లు, చురుకైన ఎన్‌సీసీ & ఎన్ఎస్ఎస్ యూనిట్లు, విభాగాల వారీ సర్టిఫికేట్ కోర్సులు, మరియు ఉత్సాహభరితమైన సహ పాఠ్య కార్యకలాపాల గురించి ఆయన సభికులకు తెలియజేశారు. విద్యాపరమైన శ్రేష్ఠత, నైపుణ్యాల పెంపు, మరియు బలమైన ప్లేస్‌మెంట్ మద్దతు ద్వారా విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి కళాశాల కట్టుబడి ఉందని ఆయన తన సందేశంలో బలంగా నొక్కిచెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ కె. రజనీలత, ప్రొఫెసర్ డి. రాజశేఖర్ ప్రొఫెసర్ శ్రీనాథ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్; మరియు స్టాఫ్ సెక్రటరీ శ్రీ ఎం. రవి కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎన్. చారి, రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. వినోదరా రావు మరియు కేజీసీఏ పూర్వ విద్యార్థుల ప్రతినిధులతో కలిసి స్ఫూర్తిదాయక సందేశాలు అందించారు మరియు విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. అధ్యాపక బృందం తల్లిదండ్రులు మరియు విద్యార్థులతో చురుకుగా సంభాషించి, టీఎస్‌కేసీ మరియు కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా అందించే విద్యా సౌకర్యాలు, ఇంటర్న్‌షిప్




అవకాశాలు మరియు ప్లేస్‌మెంట్ సహాయంపై సవివరమైన సమాచారాన్ని అందించారు. కళాశాల చేపట్టిన కార్యక్రమాలను తల్లిదండ్రులు ప్రశంసించారు మరియు విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను అభినందించారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లు, ఐక్యూఏసి కోఆర్డినేటర్, స్టాఫ్ సెక్రటరీ మరియు అధ్యాపక బృందం అంతా కలిసి, తల్లిదండ్రులు అందించిన విలువైన అభిప్రాయాలు మరియు నిర్మాణాత్మక సూచనలను హృదయ పూర్వకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆధ్వర్యంలో, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ , టిఎస్‌కెసి, సబ్జెక్ట్ ల్యాబొరేటరీలు , లైబ్రరీతో సహా కళాశాల సౌకర్యాల పర్యటనతో కార్యక్రమం ముగిసింది. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ తల్లిదండ్రులందరికీ ఘనంగా ఆతిథ్యం ఇచ్చారు. సంస్థ యొక్క నిబద్ధత మరియు శ్రద్ధ పట్ల తల్లిదండ్రులు అపారమైన సంతృప్తిని వ్యక్తం చేశారు. చివరగా, డాక్టర్ ఎన్. రమేష్ చంద్ర శ్రీకాంత్ కార్యక్రమాన్ని ముగించి, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పాల్గొన్న వారందరికీ వందన సమర్పణ చేశారు.

# రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



## కాకర్లపల్లి కొనుగోలు కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆగ్రహం.



**సత్తుపల్లి, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో కాకర్లపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఈ సందర్భంగా మండిపడ్డారు. కొనుగోళ్లు ప్రారంభమైన 45 రోజుల తర్వాత ఇప్పుడు మంత్రులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ప్రభుత్వం రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందో అర్థమవుతోందన్నారు. కేసీఆర్ హయాంలో కోతలకు ముందే సమీక్షలు నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేశారని గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా రైతులను ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లు ఆలస్యం చేయడంతో రైతులు ప్రైవేట్ మిల్లర్లను ఆశ్రయించి ఆంధ్రప్రదేశ్‌లోని మండపేట, పెద్దాపురం ప్రాంతాలకు పచ్చి వడ్లు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు క్వింటాకు రూ. 800 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలు లేక, బస్తాలు లేక, కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతు భరోసా, రైతు బీమా



అమలులో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే బస్తాలు, కొనుగోళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. సత్తుపల్లి డివిజన్‌లో భారీగా ధాన్యం ఉన్నప్పటికీ కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, ప్రైవేట్ మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తప్పుడు వైఖరిని విడనాడి మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకర్లపల్లి గ్రామ రైతులు, సత్తుపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# నిరుపేద కుటుంబానికి అండగా పూర్ణచారి

- వృద్ధ మహిళ మృతితో విషాదంలో కుటుంబం...
- బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ



**పరకాల, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ 17వ వార్డు పరిధిలోని ముదిరాజ్ కుటుంబానికి చెందిన అతి నిరుపేద వృద్ధ మహిళ బోళ్ల సరోజన మృతి చెందడంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఉండడానికి సొంత ఇల్లు కూడా లేకపోవడంతో మృతదేహాన్ని పశువుల సంత మైదానంలో ఉంచి, దాతల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న పరకాల మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జెంకి పూర్ణచారి గురువారం వెంటనే స్పందించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన కోరారు. పూర్ణచారి చూపిన మానవత్వానికి స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ మంజుల, కోమల, రత్నమాల, బిజెపి నాయకులు దుబ్బాసి కృష్ణ ప్రసాద్, సంఘ పురుషోత్తం, దాసరి రవి, సంఘ నరేష్, రాజేష్, సాగర్, రవీందర్, దిలీప్, వెంకటేష్, అశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ రెండవ దశ డిగ్రీ ప్రవేశాల రిజిస్ట్రేషన్లు ప్రారంభం..




**హనుమకొండ : మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేపటి నుంచి దోస్త్ రెండవ దశ డిగ్రీ ప్రవేశాల రిజిస్ట్రేషన్ ప్రారంభం. రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం జరిగేటువంటి దోస్త్ రిజిస్ట్రేషన్లు రేపు అనగా 15.05.2026 న ప్రారంభమవుతాయని కాకతీయ డిగ్రీ కళాశాల హనుమకొండ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ తెలిపారు. దీనికోసం విద్యార్థినీ విద్యార్థులు ఏ ఆన్లైన్ సెంటర్లో గానీ లేదా నేరుగా కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ కు విచ్చేసి రిజిస్ట్రేషన్ లను చేసుకోవచ్చని వివరించారు. రిజిస్ట్రేషన్ కోసము పదవ తరగతి ఇంటర్మీడియట్ మెమో లతో పాటుగా ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో సిద్ధం చేసుకుని రిజిస్ట్రేషన్ ప్రక్రియకు వెళ్లవలసి ఉంటుంది. దోస్త్ ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైనట్లయితే మన కళాశాల హెల్ప్ లైన్ సెంటర్ క 8801080304, 9701913789 కు ఫోన్ చేసి గాని నేరుగా సంప్రదించి కానీ పరిష్కరించుకోవచ్చు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం విజయవంతం






**గంగాధర మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఒద్యారం గ్రామంలో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఎంపీడీవో రాము ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ మాధవి , సర్పంచ్ ఉమ , ఉప సర్పంచ్ గగన్ , జీపీ సెక్రటరీ శ్యామల , పాలకవర్గ సభ్యులు, వార్డ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. మొదట గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. తరువాత గ్రామ సభ నిర్వహించి “మన ఊరి పిల్లలు మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలి” అనే సంకల్పంతో చర్చలు జరిపారు. గ్రామంలోని వార్డ్ సభ్యులు బాధ్యత తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం గ్రామంలో విద్యాపట్ల కొత్త చైతన్యాన్ని తీసుకువచ్చింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ ఏనుగు ప్రభాకర్ రావు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు, విద్యార్థుల భవిష్యత్తు అవకాశాల గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. “ప్రభుత్వ పాఠశాల ప్రతి పిల్లవాడి హక్కు, ప్రతి గ్రామం గర్వం.” ఇట్టి కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధికారులు అందరూ పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలి

### - మడికొండ రఘుపతి బి ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు



**పరకాల, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మే 3న నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్న పత్రం లీకేజీ ఉదంతం నీట్ బస్త్ర పరీక్ష నిర్వహణ వ్యవస్థాగత వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అని ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి అన్నారు దేశవ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్ష వ్రాసి ఉన్నారు ఇందులో లక్షలాది మంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు వెచ్చించి నిద్రాహారాలు మాని చదివిన వారు ఉన్నారు వీళ్ళు కాబోయే డాక్టర్ లు కలలు కన్నారు ఈ నేపథ్యం లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కొందరూ సంపన్న ధనిక వర్గాల కార్పోరేట్ శక్తులు వ్యక్తులు పరీక్షా నిర్వహణ ఉద్యోగుల తో ఏకమై పేపర్ నిర్వహణ అక్రమార్కుల తో పేపర్ లీకేజీల వ్యవహారం నడిపించి అర్హత లేని వ్యక్తుల కు మెడికల్ సీట్లు కట్టబెట్టడం మూలంగా సమాజానకి వైద్య వ్యవస్థకే ప్రమాదం అని రఘుపతి అన్నారు మళ్ళీ నీట్ పరీక్ష నిర్వహణ కు 22 లక్షల మంది విద్యార్థులు కు ఫీజు రీఫండ్ ఇచ్చిన రీ ఎగ్జామ్ కు ఫీజు లేకపోయినా మళ్ళీ దేశవ్యాప్తంగా నిర్వహించే పరీక్ష కేంద్రాలకు సెక్యూరిటీ కీ ఇంకా నిర్వహణ కు కోట్లల్లో ఖర్చు అవుతుంది ఈ భారం మళ్లీ సామాన్య పేద ప్రజలమీదే కదా పడేది అని మడికొండ రఘుపతి ప్రశ్నించారు పదవ తరగతి ప్రశ్న పత్రం నుండి మొదలుకొని నీట్ యు జి వరకు పశ్న పాత్రలు లీకు అవుతూనే ఉన్నాయనారురాబోయే రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం తో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని రఘుపతి అన్నారు

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**● కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్**



**కల్లూరు, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దేవాలయాలలో దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించ్చినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు.విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం కల్లూరు ఎస్సై హరిత తన సిబ్బందితో కల్లూరు శివారులో గల మధిర రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన బోలుసు ఏసుబాబు ఏ మానికల ఏసుబాబు, చేవూరి ఆదినారాయణ, తుమ్మల మురళి ముగ్గురు నిందుతులు రెండు ద్విచక్ర వాహనాలపై వస్తూ కల్లూరు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించుండగా, వారిని వెంబడించి పట్టుకొని వారి యొక్క వెలి ముద్రలను ఎంఎస్సిడి డివైస్ లో చెక్ చేయగా, వారిలో ఇద్దరి వేలి ముద్రలు డేటా బేస్ లో మ్యాచ్ అయ్యాయని పేర్కొన్నారు. పోలీస్ డేటా బేస్ ప్రకారం ఇద్దరు గతంలో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చారని తెలిసిందని, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు రాత్రిపూట మోటార్ సైకిళ్ళ పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మండలాల లో తిరుగుతూ దేవాలయాలను రెక్కీ చేసి ఎవరూ లేని సమయంలో వెళ్లి ఆ దేవాలయములోని హుండీలను పగులగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకుపోవడం అలాగే దారి వెంట ఉన్న కిరాణా షాపులను పగలగొట్టి అందులోని సరుకులు, డబ్బులను దొంగలిస్తామని ఒప్పుకున్నారన్నారు. గత ఆరు నెలలుగా వీరు కల్లూరు మండలం చెన్నూరు, చిన్న కోరుకొండి, తల్లాడ మండలం లోని వెంకటగిరి, మధిర మండలం లోని మల్లారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విస్సనపేట, ఆంజనేయస్వామి దేవాలయాలలో హుండీలను పగులగొట్టి అందులోని సొత్తు ను, అలాగే చెన్నూరు లోని ఒక కిరాణాషాపు లో దొంగతనం, పెనుబల్లి లోని పోస్ట్ ఆఫీస్ లో దొంగతనం చేశారు. నిందుతుల నుండి దొంగతనం చేయడానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్ళు, గడ్డపారను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. చోరి కేసుల్లో నిందుతులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన డి హరిత ఎస్సై కల్లూరు, హెడ్ కానిస్టేబుల్లు నాగేంద్ర బాబు, సత్యనారాయణ, నరసింహారావు, కల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు .


# మనోహరాబాద్ రైల్వే లైన్ కింద ఇల్లు కోల్పోతున్న భూనిర్వాసితులకు భూమి పరిశీలన



**గంగాధర మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో కొత్తపల్లి నుండి మనోహరాబాద్ రైల్వే లైన్ కింద ఇల్లు కోల్పోతున్న రంగారావుపల్లి మరియు కాసారం లోని రైతుల కుటుంబాలకు కురిక్యాల లోని సర్వే నెంబర్ 518లో ఇండ్ల స్థలము కోసం భూమి పరిశీలించిన కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ సార్ మరియు తహశీల్దార్ రజిత మేడం వీరి వెంట మండల సర్వేయర్ కుమార్ ఆర్ ఐ సంతోష్ కుమార్ అలాగే ఆర్డీవో కార్యాలయం ఎస్ ఏ షరీఫ్ మరియు జే ఏ వినోద్ ఉన్నారు.

# ఎన్నికల హామీని నిలబెట్టుకున్న సర్పంచ్

**పడాల భాగ్యలక్ష్మి రాజన్న.. నూతన వధువుకు 10116 రూ.కానుక అందజేత.**



**గంగాధర మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ప్రజాసేవలో ముందుంటామని గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న పునరుద్ఘాటించారు. మండల కేంద్రంలో నూతనంగా వివాహం చేసుకుంటున్న బుర్ల అనూష వివాహ మహోత్సవానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్, తన ఎన్నికల హామీలో భాగంగా సొంత నిధుల నుండి ₹10,116 (పది వేల నూట పదహారు) రూపాయల నగదును పెళ్లి కానుకగా వధువు కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న మాట్లాడుతూ.. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములు కావడమే తమ ధ్యేయమని అన్నారు. పేద కుటుంబాలపై పెళ్లిళ్ల భారం పడకూడదనే ఉద్దేశంతోనే ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.సమయానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న సర్పంచ్ గారికి వధువు బుర్ల అనూష కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి మహేందర్ మరియు కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

# 20న హైదరాబాద్‌లో మందుల షాపులు బంద్



**హైదరాబాద్, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇ-ఫార్మసీ, ధరల సమస్య, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎటువంటి నిర్దిష్టమైన విధానపరమైన చర్యలు తీసుకోకపోవడంతో ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడీ) ఈ నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా ఒక రోజు బంద్ కు పిలుపునిచ్చింది. ఏఐఓసీడీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన బంద్ కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా జరగనున్న బంద్ పై జరిగిన ప్రత్యేక సమావేశంలో చర్చించి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న సభ్యులందరూ బంద్ లో పాల్గొని మందుల షాపులను మూసివేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులు సంజయ్ కుమార్ మోడీ, చౌదరి, ఆనంద్ కుమార్ గౌడ్, మందా సూర్యప్రకాష్, నవనీత్ అగర్వాల్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా, డి.నాగభూషణం, ఎమ్మాడి రాములు, వై.అరవింద్ కుమార్, సతీష్ కుమార్, అరవింద్ కుమార్ అగర్వాల్, మేమత్ కుమార్, రామ్ ప్రకాష్ అగర్వాల్, శరద్ గుప్తా, కేశవ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1 లక్ష వరకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తుల స్వీకరణ**

**హైదరాబాద్,మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా 10వ పాస్, ఇంటర్, ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా మార్క్స్ / గ్రేడింగ్ ఆధారంగా రూ. 1 లక్ష వరకు స్కాలర్‌షిప్ కు ఎంపిక చేయడం జరుగుతుందని హైదరాబాద్, పంజాగుట్ట లోని నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులతో పాటు బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్ మరియు బిజినెస్ అనలిటిక్స్ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్ 100 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులకు ఆన్‌లైన్‌లో శిక్షణ, ఈ ప్రోగ్రామ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ పాస్, ఇంటర్ , ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది 100 కు పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులు ఆన్లైన్ లో నేర్చుకునేందుకు 1 లక్ష వరకు కోర్సు ఫీజు లో రాయితీ కల్పిస్తారు. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలల వరకు ఉంటుంది, సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాలెజ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం కొరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పాస్, ఇంటర్ , ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఈ క్రింద తెలిపిన వెబ్సైటు లో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవలెను. ఆన్లైన్‌లో అప్లై చేసుకునేందుకు వెబ్సైటు: www.nationalskillacademy.in కాంటాక్ట్ ఫోన్ నెంబర్: 9505800050



# జర్నలిస్ట్‌ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వీరన్నపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలి...

**జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**జర్నలిస్ట్‌ల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్.**

**జిల్లా అధ్యక్షులు టియుడబ్ల్యూజే(ఐజేయు) సిహెచ్ శ్రీనివాస్**

**కురవి మే14(పి.సి.డబ్ల్యూ న్యూస్):** జర్నలిస్ట్ సమాజం ఆత్మగౌరవానికి భంగం కలిగించేవిధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ వీరన్న నాయక్ పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని, జర్నలిస్ట్ లకు డాక్టర్ వీరన్న బహిరంగ క్షమాపణ చెప్పాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ..అంశంపై కురవి మండల జర్నలిస్ట్ లతో గురువారం మాట్లాడిన అనంతరం జిల్లాప్రదానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి పదవిలో ఉండి.., బిజెపి ఎంపి తో కురవి ఆలయంలో పూజాకార్యక్రమంలో పాల్గొనడం.., సెల్ఫీలు దిగడం డాక్టర్ వీరన్ననాయక్ బహిరంగంగానే చేసారన్నారు. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ కురవి మండలానికి చెందిన జర్నలిస్ట్ సహదేవ్ వార్త రాసాడని.., దానికి వివరణ ఇచ్చుకునే ప్రయత్నమో.., లేదంటే ఎందుకు సెల్ఫీలు దిగాల్సివచ్చిందో తెలియజేయకుండా తానే జర్నలిస్ట్ లపై సోషల్ మీడియాలో ప్రతిదాడికి దిగాడని, సహదేవ్ తోపాటు జర్నలిస్ట్ లందరిని పలుచని చేసే విధంగా పోస్టింగ్ లు చేయడమేకాకుండా, జర్నలిస్ట్ ల సామాజిక గౌరవాన్ని, వృత్తిపరమైన విలువలను పట్టించుకోకుండా డాక్టర్ వీరన్న వ్యాఖ్యలు చేసారన్నారు. అయినప్పటికీ ఈ..విషయాన్ని వివాదం చేయకూడదని, కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే చర్చించాలని ఆలోచనతో కురవి మండల జర్నలిస్ట్ లు ప్రయత్నం చేసినా డాక్టర్ వీరన్న పద్దతిలో మార్పురాలేదని, పార్టీ ముఖ్యనాయకులు చెప్పిన పట్టింపులేని దోరణితో వ్యవహరిస్తున్నాడని శ్రీనివాస్ అన్నారు. మార్పు రావాలని., చేసిన తప్పిదాన్ని తెలుసుకోవాలని, జర్నలిస్ట్ ల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ జర్నలిస్ట్ లతో ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారని వారి స్వంత నియోజకవర్గంలో కాంగ్రెస్ రాష్ట్రస్థాయి నాయకుని తీరు ఇలా ఉండడం



విచారకరమని శ్రీనివాస్ తెలిపారు. సంఘటన జరిగి చాలారోజులైన ఇప్పటివరకు సంయమనంతోనే వ్యవహరించామని గుర్తుచేసారు. చేసిన తప్పును, పొరపాటు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోనట్లయితే.., మొదట డోర్నకల్ నియోజకవర్గవ్యాప్తంగా, తర్వాత మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆద్వర్యంలో జర్నలిస్ట్‌లను అందరిని కలుపుకొని నిరసన కార్యక్ర మాలు నిర్వహిస్తామని జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లాప్రదానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి హెచ్చరించారు.

# రైతన్నను రోడ్డున పడేసిన కాంగ్రెస్ పాలన..!

**● ధాన్యం కొనుగోళ్లలో జాప్యం.. క్వింటాకు 5-8కిలోల తరుగు.. ● అన్నదాతపై బహిరంగ దోపిడీ!! ● ప్రకృతి ఒకవైపు.. ప్రభుత్వ నిర్లక్ష్యం మరోవైపు..! ● బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న**

**ములుగు,మే14(పి.సి.డబ్ల్యూ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితులపై బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజా ప్రభుత్వం" పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో రైతన్నకు కష్టాలు, కన్నీళ్లు, నష్టాలే మిగిలాయని మండిపడ్డారు. గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం రాశులతో రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నా, కొనుగోళ్లలో తీవ్ర జాప్యం కొనసాగుతోందన్నారు. క్వింటాకు 5నుంచి 8 కిలోల వరకు తరుగు పేరుతో రైతుల రక్తం చెమటల



పంటను దోచుకుంటున్నారని, ఇది రైతుపై జరుగుతున్న ఘోర అన్యాయమని భూక్య జంపన్న ధ్వజమెత్తారు. ఒకవైపు అకాల వర్షాలతో ధాన్యం తడిసి నాణ్యత కోల్పోతుండగా, మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో సరైన రక్షణ చర్యలు లేక రైతు పూర్తిగా నష్టపోతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తుతో విలవిలలాడుతున్న రైతన్నను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, చేతులెత్తేసి చూస్తోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా గిట్టుబాటు ధర, వేగవంతమైన కొనుగోళ్లు, కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలతో రైతును గౌరవించిం దని గుర్తు చేశారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుకు రక్షణ లేదు, ధాన్యానికి భరోసా లేదు, కొను గోలు కేంద్రాల్లో న్యాయం లేదని తీవ్రంగా విమర్శి ంచారు.తక్షణమే ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో జాప్యాన్ని తొలగించి, తరుగు దోపిడీని అరికట్టి, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు. రైతన్నను ఇబ్బందులకు గురిచేస్తే బీఆర్ఎస్ పార్టీ రైతుల తరఫున పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతాం

**- బీసీ జేఏసీ జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష**

**- జీవన్ రెడ్డిని కలిసిన దాసరి ఉష బృందం**

**పెద్దపల్లి,మే 14:(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పార్టీ సభ్యత్వ ఇన్చార్జి జీవన్ రెడ్డిని పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గురువారంమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో ఆమెతో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. దాసరి ఉష మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిలో జీవన్ రెడ్డి కృషి వెలకట్టలేనిదని,ఆయన నాయకత్వంలో క్షేత్రస్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలోనూ,పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంలోనూ ఆయన అందిస్తున్న సహకారం



స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ,రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.జీవన్ రెడ్డిని కలిసిన వారిలో బీఆర్ఎస్ సర్పంచులు మచ్చ అరుణ నాగరాజు,బుషి సదాశివ రెడ్డి,గ్రామ అధ్యక్షులు రావుల స్వామి గౌడ్,దాడి ఐలయ్య,ఉప సర్పంచ్ లోనే సదయ్య, ఉపాధ్యక్షులు పిట్టల సది,యూత్ ప్రెసిడెంట్లు కలవేన మహేష్, కలవేన రాము,ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రెసిడెంట్ మచ్చ రాహుల్, స్వేరో జిల్లా ప్రెసిడెంట్ మల్లారపు మహేందర్,కామిడి సంధ్య వెంకట్ రెడ్డి,కామిడి రవీందర్ రెడ్డి, కాసర్ల హనుమంత రెడ్డి,వార్డు సభ్యులు శ్రవణ్,మీడియా ఇన్చార్జి అబ్దుల్ మాలిక్,మహేందర్, హరీష్,ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ నాయకులు ఉమాపతి,పవన్, అవినాష్, అక్షయ్,గణేష్, సంజయ్, రాహుల్,అశోక్, రమేష్,అజీమ్,సాగర్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# షాహీన్ జూనియర్ కాలేజ్ కరీంనగర్‌లో ఘన విద్యా సన్మాన సభ

## 1700 మందికి పైగా హాజరు.. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

**కరీంనగర్ టౌన్ మే14 (పిసిడబ్ల్యూ న్యూస్):** షాహీన్ జూనియర్ కాలేజ్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా “విద్యా సన్మాన సభ” నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 1700 మందికి పైగా హాజరై సభను విజయవంతం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేధావులు మరియు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ ఖదీర్, వలీ రహ్మాని మరియు డాక్టర్ అషర్ అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు.ఈ సందర్భంగా మెడికల్ విద్యలో ప్రవేశాలు సాధించిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ స్థాయిలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారు, అలాగే ఎస్ఎస్‌సీ టాపర్లను ఘనంగా సన్మానించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. డాక్టర్ అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ “విద్యే మనిషికి అసలైన ఆభరణం, సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆధారం” అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ముస్లిం సమాజం విద్యారంగంలో మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. షాహీన్ విద్యాసంస్థలు అదే లక్ష్యంతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు.కేవలం రెండు సంవత్సరాల్లోనే షాహీన్ కరీంనగర్ 11 మెడికల్ సీట్లు సాధించి, జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విశేష ఫలితాలు సాధించడం గొప్ప విషయం అని ఆయన







అన్నారు. ఈ విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల కృషే కారణమని కొనియాడారు. వలీ రహ్మాని మాట్లాడుతూ విద్యతో పాటు పరిశోధన, ఆవిష్కరణలు మరియు సమాజ సేవపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. తమ జ్ఞానం, ప్రతిభను సమాజాభివృద్ధికి ఉపయోగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షాహీన్ జూనియర్ కాలేజ్ కరీంనగర్ చైర్మన్ సయ్యద్ ఏజాజ్ అహ్మద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ప్రజలు మరియు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యారంగంలో మరింత ప్రతిష్టాత్మక విజయాలు సాధించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసిన ఈ కార్యక్రమం షాహీన్ కరీంనగర్ విద్యా సేవలకు ప్రతీకగా నిలిచింది.

# పీఎంజే జ్యువెలరీ చోరీ కేసులో కరీంనగర్ పోలీసులకు కీలక విజయం... ముగ్గురు నిందితుల అరెస్ట్





**కరీంనగర్ టౌన్ మే14(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్‌లో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ చోరీ కేసులో పోలీసులకు కీలక విజయం లభించింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పర్యవేక్షణలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మొత్తం ఐదుగురు ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించగా, ఇంకా ఇద్దరు పరారీలో ఉన్నారు.పోలీసుల దర్యాప్తులో ఈ భారీ చోరీకి బీహార్‌కు చెందిన కుఖ్యాత నేరస్థుడు సుబోధ్ సింగ్ ప్రధాన సూత్రధారి అని తేలింది. ప్రస్తుతం అతను మరో కేసులో జైలులో ఉన్నప్పటికీ, ఈ కేసులో అతని పాత్రపై పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. అరెస్టయిన నిందితులను విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ చోరీలో ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తం 11 మంది ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారందరి వివరాలను సేకరించిన పోలీసులు, ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.దాదాపు రెండు నెలల ముందుగానే ఈ చోరీకి ప్రణాళిక రచించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. బీహార్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన రెండు వేర్వేరు బృందాలు సంయుక్తంగా ఈ నేరాన్ని అమలు చేసినట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి 6 పిస్టల్స్, 15 మ్యాగజైన్లు, రూ.51 వేల నగదు, 2 మొబైల్ ఫోన్లు, 2 సిమ్ కార్డులు, 2 వాహనాలు, భారీ మొత్తంలో బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.చోరీ అనంతరం కొందరు నిందితులు నకిలీ నాణేలు వినియోగిస్తూ తప్పించుకుని పశ్చిమ బెంగాల్ చేరుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మిగిలిన నిందితుల కోసం వివిధ రాష్ట్రాల్లో గాలింపు కొనసాగుతోందని, త్వరలో వారినీ అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. కరీంనగర్ పోలీసుల ఈ విజయవంతమైన ఆపరేషన్‌ను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కేసుతో అంతర్రాష్ట్ర నేర ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# “గ్రామాభివృద్ధికి బాటలు వేస్తూ.. శ్రీనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం”



**మల్లంపల్లి మండల ప్రతినిధి,మే14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ గ్రామంలో గ్రామాభివృద్ధికి కీలకమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుభారంభం పలికారు. గ్రామంలో పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో చేపడుతున్న ఈ పనులు గ్రామ అభివృద్ధికి మరింత దోహదపడనున్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు గుగులోతు లచ్చిరాం కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు అంతర్గత రహదారులను కూడా దశల వారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వర్షాకాలంలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.శ్రీనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అజ్మీర మాన్ సింగ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు తుత్తురు రాజు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు సమానంగా జరుగేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కామా రమేష్, నెమలపూరి శ్రీనివాస్, బిలావత్ దసురు, దేశ్య , రాజు, చందులాల్, నల్లల మల్లయ్య, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొని అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని కోరారు. గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై నాయకులకు అభినందనలు తెలిపారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంతో రాకపోకలు సులభతరం అవుతాయని, ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు.

# కరీంనగర్‌లో విషాదం: ఎల్ఎండి డ్యామ్‌లో పడిపడి యువతి మృతి





**కరీంనగర్ టౌన్ మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని 37వ డివిజన్ షా సాహెబ్ మొహల్లాకు చెందిన దివంగత దావూద్ ఖాన్ మనవరాలు, నవాజ్ ఖాన్ కుమార్తె నిన్న లోయర్ మానైర్ డ్యాం (ఎల్ఎండి డ్యామ్)లో అనుకోకుండా పడిపోవడంతో విషాదకరంగా మృతి చెందారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే ఆల్ ఇండియా మజ్లిస్ -ఎ- ఇత్తేహదుల్ ముస్లిమీన్ టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులు నవాజ్ ఖాన్, ఫిరోజ్ ఖాన్, పర్వేజ్ ఖాన్‌లను కలిసి సంతాపం తెలిపారు మరియు సంఘటన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన పోలీసు అధికారులతో మాట్లాడి ఘటనపై సమాచారం సేకరించారు. ఈ ఉదయం కరీంనగర్ సివిల్ ఆసుపత్రిని సందర్శించి, డీసీహెచ్ఎస్ మరియు వైద్యులతో చర్చలు జరిపి, పోస్ట్‌మార్టం ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా పోలీసులతో సమన్వయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కో-కార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం (భైబాని), ఎఐఎంఐఎం జాయింట్ సెక్రటరీ హఫీజ్ మోయిజ్ ఉద్దీన్ ఖాద్రీ, ఆరీఫ్, బాబుజానీ, వాజిద్, మజర్, సాజిద్, గఫార్, ఏ. సురేష్, తాజుద్దీన్, సిను, ఎఐఎంఐఎం బృంద సభ్యులు మరియు కార్పొరేటర్ ఇక్రం సికందర్ పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పరకాలను అభివృద్ధి చేద్దాం

**పరకాల, మే14 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో విద్యా వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ప్రజాప్రతినిధుల సమావేశము, పేరెంట్ టీచర్స్ సమావేశము మరియు పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పరకాల వార్డు కౌన్సిలర్లతో పాటు సమీప గ్రామాలు సర్పంచులు , విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు కూడా హాజరై తమ అమూల్యమైన సూచనలు సలహాలను మరియు కళాశాల అభివృద్ధికి తోడ్పడుతామని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు,ఆధునిక సౌకర్యాల తో కూడిన నూతన భవనం కూడా త్వరలో అందుబాటులోకి వస్తుంది కావున పరకాల పరిసర ప్రాంతాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు పరకాల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందేలా తమవంతు సహకారం అందిస్తా మని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ మరియు అధ్యాపకుల చేస్తున్న కృషి ఎంతో అభినం దనీయం అని ప్రశంసలు కురిపించారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా మన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అభివృద్ధి చేద్దామని ఒక వ్యక్తి మన దగ్గర దేనినైనా దొంగలించగలరు కానీ విద్యను మాత్రం దొంగలిం చలేరని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులుగా కళాశాల అభివృద్ధి కోసం మీ అందరూ కూడా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి తోడ్పడాలని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. కళాశాలలో చదివి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను మరియు హాజరైన ప్రజా ప్రతినిధులను, తల్లిదండ్రులను ప్రిన్సిపల్ మరియు



ప్రజా ప్రతినిధులకు సన్మానం



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

అధ్యాపక బృందము ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. మల్లయ్య, స్టాప్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎలిషాల అశోక్, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ జి పావని, కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్ ,అధ్యాపకులు డాక్టర్ భీమ్ రావు, బి. మహేంద్రరావు, డాక్టర్ ఆడెపు రమేష్, డాక్టర్ కల్పన, డాక్టర్ కే జగదీష్ బాబు, ఏం సమ్మయ్య, ఆర్. ఈశ్వరయ్య, ఎస్ రాజశ్రీ, డాక్టర్ డి సంజయ్ కుమార్, పవన్ ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# నీట్ పేపర్ లీకేజీపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం


**రామన్నపేట మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్నీ నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు లిబట్టె సంతోష్ కుమార్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్‌కి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీతో 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడింది. మోడీ పాలనలో వరుస పేపర్ లీకులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. మోడీ ప్రభుత్వంలో గత పదేళ్లలో 89 పేపర్ లీకులు కాగా, 48 సార్లు మళ్లీ పరీక్షలు నిర్వహించడం సిగ్గుచేటు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఈ మోడీ ప్రభుత్వం దేశ ప్రజానికానీకి సమాధానం చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, కోట సుధాకర్, కేశవదాసు వెంకటేష్, బొడ్డు సురేందర్ రావు, ఏటెల్లి పరమేష్, చల్లా సత్యప్రకాష్, బండ లింగస్వామి, ఇనాయతుల్లా బైగ్, గుండాల సతీష్, పెరమల్ల నవీన్, తెల్ల శేఖర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బైరబోయిన శోభా, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కల్లూరి శివ, కందగట్ల రాహుల్, యువజన కాంగ్రెస్ నాయకులు పల్లపు రవి, జవ్వాజి శ్రీకాంత్, కన్నెబోయిన రవీందర్, సింగరాజు యశ్వంత్, అంజద్, అజార్, కందుల మణి, నల్లబాల శరత్, సుర్వి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పాఠశాలల బాధ్యతను సర్పంచ్‌లకు అప్పగించిన ప్రభుత్వం

- సర్పంచుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వెల్లడించిన ఎంఈఓ బుచ్చయ్య.
- బాల్య వివాహాలను అరికట్టండి, భ్రూణ హత్యలు చేసే వారిని కఠినంగా శిక్షించండి
- వైద్యాధికారిణి నాగమణి వెల్లడించిన వివరాలు.
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడానికి బోర్డులను ఏర్పాటు చేయండి
- వందేమాతరం ఫౌండేషన్ అశోక్ రెడ్డి సూచనలు.
- పాఠశాలల విషయంలో కావలసిన చోట సదుపాయాలను ఏర్పాటు చేస్తా, మున్సిపల్ చైర్మన్ శ్రవణ్
- ప్రభుత్వ పాఠశాలను నెంబర్ వన్‌గా మారుస్తాను: మడిపల్లి సర్పంచ్
- విద్యార్థులు చదువుకున్న చదువును డైరీ రూపకంగా ఇవ్వండి. అమ్మాపురం సర్పంచ్ సునీత వీరారెడ్డి
- ప్రైవేటు పాఠశాల బస్సులను గ్రామంలోనికి రానివ్వకండి. పలువురు సర్పంచుల సూచనలు?.
- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని విధాలుగా ఏర్పాటు చేస్తున్నాం. ఎంఈఓ బుచ్చన్న










**తొర్రూరు ప్రతినిధి, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడిలో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతిలో ఉన్నత స్థానంలో మార్కులను సాధించి డివిజన్ కి మంచి పేరు తెచ్చిన విద్యార్థులు ఉన్నారు.వారిని ప్రోత్సహించేవారు లేకనే ప్రైవేట్ పంపిస్తున్నాం అంటున్న తల్లిదండ్రులు.?. జిల్లాలో రాసిన పదవ తరగతి విద్యార్థులలో 97 మంది విద్యార్థులు మాత్రమే ఫెయిలయ్యారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి సప్లమెంటరీ రాయించేందుకు ప్రత్యేక క్లాసులు తీసుకుంటున్న ఉపాధ్యాయులు. గ్రామాలలోని పాఠశాలకు ప్రోత్సహించేవారు లేకనే, మంచిగా విద్యను బోధించే ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ కూడా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారంటే విద్యార్థుల పట్ల ప్రోత్సహించేవారు కరువయ్యారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీలో ఉండే పాఠశాలలను గ్రామ సర్పంచులకు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ విషయాన్ని వెల్లడించేందుకు ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచులకు, మున్సిపాలిటీ చైర్మన్ లకు కౌన్సిలర్లకు విషయాలను వెల్లడించేందుకు మండల విద్యాధికారి బుచ్చయ్య ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఒకరిద్దరు మినహా ప్రతి ఒక్క గ్రామ సర్పంచులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యాధికారిని నాగమణి, మున్సిపాలిటీ చైర్మన్ తూణం శ్రావణ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి జయ జయహే తెలంగాణ పాటతో సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశానికి హాజరైన ప్రముఖులందరూ చేసిన సూచనలను తూచా తప్పకుండా పాటిస్తే ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాలని ఆలోచన విద్యార్థులకు రాకుండా ఉంటుందని తల్లిదండ్రులకు కూడా విషయాన్ని వెల్లడిస్తే వారు కూడా ప్రైవేట్ పాఠశాలలకు పంపించరు అని పలువురు సూచనలు అందించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డాక్టర్ నాగమణి అనేక సూచనలు సర్పంచులకు అందించారు. అందులో ప్రముఖంగా గ్రామంలో ఉండే 18 సంవత్సరాల లోపల ఆడపిల్లల సంఖ్యను తీసుకోవాలని కొందరు 14 సంవత్సరాల వయసు వచ్చిన వారికి తల్లిదండ్రులు వివాహాలు జరిపిస్తున్నారని ఈ విషయం కొందరు సర్పంచులకు తెలిసినప్పటికీ కూడా మిన్న కుండిపోతున్నారని సమాచారాన్ని వెలికి తీశారు. ఇవే కాకుండా 18 సంవత్సరాల లోపు మైనర్ బాలికలకు భ్రూణ హత్యలు చేయిస్తున్నారని విషయం తెలుసుకున్న వారి ఎవరైనా సరే వైద్యురాలు దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రైవేటుగా ఎవరైనా వైద్యులు ఇలాంటి సాహసాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. గ్రామంలో ఉండే సర్పంచులు అందరికీ ప్రతి వీధిలో ఉండే ప్రతి ఒక్క వ్యక్తి కూడా వారికి తెలిసి ఉంటుందని విద్యార్థినీ విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళనివ్వకుండా ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించే విధంగా మీరు చర్యలు తీసుకుంటే ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు చదువు చెప్పి పదవ తరగతిలో ఉన్నత మార్కులతో పాస్ చేయిస్తున్నారు అంటే వారి బోధన ఎలా ఉందో మీరు అర్థం చేసుకోవచ్చని అన్నారు. **వందేమాతరం ఫౌండేషన్: అశోక రెడ్డి ఉన్నత మార్కులతో పాసైన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహం కరువు.** ప్రైవేటుపాఠశాలల కన్నా దీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా భోజనం చేసి అహర్నిశలు కష్టపడి విద్యను బోధించి పదవ తరగతిలో మంచి మార్కులతో విద్యార్థులను ప్రోత్సహించి మార్కులు తెప్పించిన సరే విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహించేవారు కరువయ్యాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ముందు కానీ ప్రధాన సెంటర్లలో వారి విద్యార్థిని విద్యార్థులు సాధించిన మార్పులతో ఫ్లెక్సీల రూపంలో వారి ఫోటోలతో సాధించిన మార్కులతో పబ్లిక్ గా వెల్లడిస్తున్నారని అలాంటి ప్రోత్సాహాలు ప్రభుత్వ పాఠశాలలో లేకనే విద్యార్థుల తల్లిదండ్రులు కొంచెం అసహనం ఏర్పడిందని అన్నారు. తోరూర్ పట్టణంలో ఉన్న కౌన్సిలర్లు గ్రామపంచాయతీ సర్పంచులు కూడా విద్యార్థిని విద్యార్థుల పట్ల శ్రద్ధ కనబరిచి విద్యార్థులు డ్రా వుట్ కాకుండా చూడాల్సిన బాధ్యత సర్పంచ్ల పై ఉందని సూచించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు విద్యార్థుల పట్ల శ్రద్ధ కనపరిచి వారిని ప్రోత్సహించినప్పుడే ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ఉంటారని మనసులోని మాటను వారు వెళ్లబుచ్చారు.మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య ప్రసంగిస్తూ గ్రామపంచాయతీలో ఉండే ఏ పాఠశాల అయినా సరే గ్రామ సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ విషయాలను మీకు వెల్లడించడం జరుగుతుందని పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వీధి వీధిలో ఉండే విద్యార్థిని విద్యార్థులను పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని అదే కాకుండా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు నచ్చజెప్పి అన్ని రకాల ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యను బోధిస్తున్నారని అవే కాకుండా మధ్యాహ్న భోజన పథకం అవి అనేక వసతులను విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన విషయాన్ని సుమారు 45 నిమిషాల పాటు ఏకధాటిగా సర్పంచులకు, కౌన్సిలర్లకు విన్నవించారు. తోరూర్ మండలంలో 9 జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలు ఉన్నాయని పేర్కొన్నారు. 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలను జరుపుతున్నాయని సూచించారు జిల్లా స్థాయిలో మొత్తం 97 మంది విద్యార్థులు ఫెయిలయ్యారని ప్రస్తుతం విద్యా సంవత్సరం రాష్ట్రంలో ఐదవ స్థానానికి చేరుకున్నదని వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ డివిజన్లో మహిళల కోసం ప్రత్యేక క్యాంపు నిర్వహించామన్నారు ఏడు మండలాల పిల్లలు ఫెయిల్ అయిన పిల్లలకు శిక్షణ జూన్లో జరిగే పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారికి బోధించడం జరుగుతుందని తెలిపారు లైబ్రరీ డే గా జూన్ 12 వరకు అన్ని పాఠశాలలో పుస్తకాలను సర్దే విధంగా చూడాలని సూచనలు ఇచ్చారు. మండలంలో కాంప్లెక్స్ మూడు ఉన్నాయని అందులో తొర్రూరు, వెలికట్ట, చర్లపాలెం. చర్లపాలెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయునీగా పని చేస్తూ ఎంఈఓ గా మరో బాధ్యతలు చేపడుతున్నారని గుర్తు చేశారు. మండలంలో గల గ్రామపంచాయతీ సర్పంచులు వారి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరడంతో మడిపల్లి గ్రామ సర్పంచ్ తన పరిధిలో ఉన్న పాఠశాలను నెంబర్ వన్ స్థానానికి తీసుకు వెళ్లే విధంగా అహర్నిశలు విద్యార్థుల కోసం కష్టపడతానని తెలియజేశారు. అమ్మాపురం సర్పంచ్ సునీత వీరారెడ్డి తన మనసులోని మాటను వెల్లపుచ్చుతూ ప్రస్తుతం విద్యార్థులు 250 మంది విద్యను అభ్యసిస్తున్నారని 13 మంది టీచర్లతో పాఠశాల కొనసాగుతుందని విద్యార్థులు కు ఉపాధ్యాయులు మంచి బోధనఇస్తున్నప్పటికీ కూడా వారు చదువుతున్న చదువు డైరీ రూపంలో పిల్లలకు అందిస్తే తల్లిదండ్రులకు కూడా ఉపాధ్యాయులు చెప్పే బోధన విషయాన్ని వారు కూడా తెలుసుకుంటారని సూచనప్రాయంగా అభిప్రాయం వెల్లడించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్పంచులు కొందరు వివాహ శుభకార్యాలకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ కూడా వారి కార్యక్రమాలను రద్దు చేసుకొని శిక్షణ తరగతులకు రావటం జరిగిందని గతంలో కూడా ఎప్పుడు కూడా సర్పంచ్లకు విద్యాశాఖ తరపున సూచనలు అందించలేదని ఇదే మొదటిసారి కావడంతో సర్పంచులు కూడా గ్రామ పాఠశాల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేస్తామని ప్రైవేటు పాఠశాలల బస్సులను పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులకు తెలియపరచి ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించే విధంగా చూస్తామని పలువురు సర్పంచులు హామీ ఇచ్చారు.

## ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ








**● కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది ● ఆశావహులకు రేపటి వరకు అవకాశం ● ఎస్‌సి సెల్ ఉమ్మడి జిల్లా పరిశీలకులు కొరివి అరుణ్ కుమార్**

**కరీంనగర్ మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ దళిత కార్యకర్తకు తగిన గుర్తింపు వుంటుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్ సి సెల్ పరిశీలకులు కొరివి అరుణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మానకొండూరు ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్ సి విభాగము చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు వారి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఒక వినూత్న పద్ధతిలో జిల్లా ఎస్ సి సెల్ మరియు నగర ఎస్ సి సెల్ అధ్యక్షుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. పార్టీ కోసం కష్ట పడ్డ వారికి గుర్తింపు ఇవ్వడం లో భాగంగానే పార్టీ కమిటీ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగి పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు కచ్చితంగా తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం గారు మరియు అర్బన్ డిసిసి అధ్యక్షులు అంజన్ కుమార్ అనుమతితో కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్ష పదవి ఆశావహుల నుంచి వారు దరఖాస్తులు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి 20 దరఖాస్తులు, నగర ఎస్.సి సెల్ అధ్యక్ష పదవికి 5 దరఖాస్తులు వచ్చాయని, మండల అధ్యక్ష పదవి ఆశిస్తూ దాదాపు 10 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ దరఖాస్తులన్నిటినీ క్రోడీకరించి ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణకి అందజేయడం జరుగుతుందని, ఎటువంటి పైరవీలకు తావు లేకుండా స్థానిక నాయకుల సలహాలు సూచనల మేరకు కష్టపడ్డ కార్యకర్తలతోనే కమిటీల ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఈరోజు దరఖాస్తు చేసుకోలేని ఆశావాహులకు రేపటి వరకు అవకాశం ఉందని, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల లోగా వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దళిత కాంగ్రెస్ నాయకులు, ఆశవహులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మాన కార్యక్రమం











**తొర్రూరు ప్రతినిధి, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో అంటే కొందరు విద్యార్థులకు ఎంతో ఇష్టంగా ఉంటుంది అని అంటున్నారు. ప్రైవేటు పాఠశాలలో కూడా విద్యాబోధన ఎలా ఉన్నప్పటికీ ఖర్చుతో కూడుకున్న విద్య అని అదే ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నేర్చుకున్నప్పటికీ కూడా ఉపాధ్యాయులు ఎంతో చక్కగా బోధిస్తున్నారని విద్యార్థినీ విద్యార్థులు వారి మనసులోని భావాన్ని వెళ్ళగొచ్చారు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని గుర్తూర్ గ్రామపంచాయతీలో గల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2026 సంవత్సరంలో పదవ తరగతిలో పరీక్షలు రాసిన విద్యార్థిని ,విద్యార్థులు అందులో బి .చిత్ర భార్గవి 502/600 సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే జే. ప్రేమ్ నాయక్ 481/600. పదవ తరగతి పరీక్షల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. తృతీయ స్థానంలో ఎస్ .వెన్నెల 467/600. స్థానంలో నిలిచారు. వీరందరికీ గుర్తూర్ పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల సమక్షంలోనే గ్రామ సర్పంచ్ వి కవిత బాలకృష్ణ మరియు హై స్కూల్ ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు వీరిని గురువారం ఘనంగా సన్మానించారు.ప్రథమ స్థానం సాధించిన బి చిత్ర భార్గవిని పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు మనోహర్ స్వామి పలకరించగా తన మనసులోని భావాన్ని వెళ్ళబుచ్చారు. పరీక్షల సమయంలో తనకు జ్వరం రావడంతో అధిక మార్కులు సాధించలేకపోయానని అప్పటికి కూడా జ్వరంతోనే పరీక్ష నిర్వహించడం జరిగిందని అయినప్పటికీ కూడా ఫస్ట్ క్లాస్ లో నిలిచినందుకు ఎంతో ఆనందం ఉందని పేర్కొన్నారు. తనకు బైపిసి అంటే ఎంతో ఇష్టమని మళ్లీ కూడా ప్రభుత్వ కాలేజీలోనే విద్యను అభ్యసిస్తానని పేర్కొన్నారు. ఉన్నత చదువులు కూడా ఇలాగే జిల్లా స్థాయి కాకుండా రాష్ట్ర స్థాయిలో రాణించాలని సర్పంచ్ మరియు ఉపాధ్యాయులు కోరుతూ చిత్ర భార్గవి అభినందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన ప్రేమ్ నాయక్ అందుబాటులో లేకపోవడంతో తండ్రిని సన్మానించారు ఉపాధ్యాయులు.

# కరీంనగర్‌లో ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై సమగ్ర విచారణ జరపాలి: జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం లేఖ



Email:karimnagardcc9@gmail.com Mobile:9346662310

DISTRICTCONGRESSCOMMITTEE
KARIMNAGAR
Office:H.No.3-31,IndiraBhavan,Padmanagar,Karimnagar-505001

Dr.Medipalli Sathyam
President
MLA, Choppadandi

Date:14-05-2026

To
The District Collector
Karimnagar.

Madam,

Sub:- Conducting a Comprehensive Inquiry into the Private Hospitals located in Karimnagar - Reg.

-@-

As you are aware that Private Hospitals are currently springing up indiscriminately in Karimnagar Town often without any prior experience in the field. In many of these establishments basic infrastructure is woefully lacking. Numerous wealthy individuals are colluding to launch these private hospitals with a purely commercial mindset. Consequently, they hire unqualified Doctors and Staff at meager salaries and have them perform surgeries, thereby putting patients' lives at risk. Furthermore, the maintenance of essential facilities such as Elevators, Wheelchairs and Beds are abysmal, and patients are suffering due to the lack of proper sanitation. Even for minor ailments, unnecessary diagnostic tests are being conducted, resulting in bills running into lakhs of rupees.

There is an urgent need to conduct a comprehensive enquiry into the irregularities occurring within these private hospitals and to take appropriate remedial measures.

I, therefore request you to look into the matter personally and a comprehensive enquiry be conducted into all hospitals in Karimnagar as early as possible

Yours Sincerely
(Medipalli Sathyam)


**కరీంనగర్ టౌన్ మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలో ఎటువంటి అనుభవం లేకుండా విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, డాక్టర్ మేడిపల్లి సత్యం నేడు జిల్లా కలెక్టర్ కి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కరీంనగర్‌లో చాలా ప్రైవేట్ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు అత్యంత దయనీయంగా ఉన్నాయి. ధనవంతులు పూర్తిగా వ్యాపార ధోరణితో కుమ్మక్కై ఆసుపత్రులు పెడుతున్నారు. అర్హత లేని డాక్టర్లు, సిబ్బందిని తక్కువ జీతాలకు పెట్టుకుని వారితో శస్త్రచికిత్సలు చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. "లిఫ్టులు, వీల్‌చైర్లు, బెడ్లు వంటి అత్యవసర సౌకర్యాలు లేవు, వీటిపై పర్యవేక్షణ అవసరం, సరైన పారిశుద్ధ్యం లేక రోగులు నరకం చూస్తున్నారు. చిన్న జ్వరం వచ్చి చికిత్స కోసం డాక్టర్ ను సంప్రదిస్తే అనవసర పరీక్షలు రాసి లక్షల్లో బిల్లులు దోచుకుంటున్నారు. ఇది ప్రజారోగ్యంతో వ్యాపారం చేయడమే" అని ఆరోపించారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వెంటనే జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని లేఖలో కోరినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం. కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీని సహించేది లేదు. ప్రజల ప్రాణాలతో ఆటలాడే ఆసుపత్రులపై ఉక్కుపాదం మోపాల్సిందే" అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ కొత్త మండలాధీశులు వీరే

## నాలుగు మండలాల్లో కొత్త వారికి చోటు

## రెండు మండలాల్లో పాత వారి కొనసాగింపు

**కరీంనగర్ జిల్లా మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంలో భాగంగా మార్పులు చేపట్టాలని అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మానకొండూర్ నియోజకవర్గంలోనూ మండల పార్టీ అధ్యక్షుల మార్పుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పార్టీ మండలాధ్యక్షుల జాబితాను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీసెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం విడుదల చేశారు. మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ద్యావ శ్రీనివాస్ రెడ్డి(జగ్గయ్యపల్లి), శంకరపట్నం మండల పార్టీ అధ్యక్షునిగా బండారి తిరుపతి(కేశవపట్నం), గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షునిగా బొడ్డు సునిల్ (గన్నేరువరం), బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షునిగా లింగాల శ్రీనివాస్ (బెజ్జంకి), తిమ్మాపూర్ మండల పార్టీ అద్యక్షునిగా బండారి రమేశ్ (పోలంపల్లి), ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షునిగా కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ముస్కానిపేట్) లను నియమించారు. అయితే. తిమ్మాపూర్, ఇల్లంతకుంట మండలాల్లో పాత వారికే తిరిగి అవకాశం కల్పించగా, మిగిలిన నాలుగు మండలాల్లో అధ్యక్షులను మార్చి కొత్త వారికి పగ్గాలు అప్పగించారు. అవకాశం కల్పించారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవడం తదితర అంశాలపై అధికార కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారించినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఆ దిశగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడంలో భాగంగానే నియోజకవర్గంలో చేర్పులు, మార్పులు చేపట్టినట్టు ఆయన వివరించారు. పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన వారంతా కాంగ్రెస్ బలోపేతానికి కష్టపడి పని చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు పర్యాయాలు కొనసాగడం, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే మనందరి లక్ష్యం కావాలని, ఆ దిశగా పని చేయాలన్నారు. పార్టీ మండలాధీశులుగా నియామకమైన వారికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అభినందించారు. అలాగే పార్టీ మాజీ మండల అధ్యక్షుల పాత వారు అందించిన సేవలను కవ్వంపల్లి కొనియాడుతూ, త్వరలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు.



Mobile: 9000333666
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

11 May, 2026

ORDER

In consultation with Shri MEDIPALLY SATHYAM, President, Karimnagar District Congress Committee, the proposals for the appointment of Mandal / Town Presidents in Manakondur Assembly Constituency of Karimnagar District has been approved, with immediate effect.

| Sl. No. | Name of the Mandal / Town | Name of the President |
|---|---|---|
| 1 | Manakondur | Shri Dyava Srinivas Reddy |
| 2 | Thimmapur | Shri Bandari Ramesh Goud |
| 3 | Shankarapatnam | Shri Bandari Thriupathi |
| 4 | Ganneruvaram | Shri Boddu Sunil |

We sincerely hope and trust you will strengthen the Congress party by striving hard and put in every nerve to build up the organization from gross-root level.

(B. MAHESH KUMAR GOUD, MLC)
President, Telangana Pradesh Congress Committee

# అరెపల్లి దర్గా వద్ద సెంటర్ లైట్ మంజూరు... ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి





**కరీంనగర్ టౌన్ మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి చొరవతో సుడా నిధుల ద్వారా కరీంనగర్‌లోని అరెపల్లి దర్గా వద్ద సెంటర్ లైట్ మంజూరు చేయబడింది. కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు నిర్వహించిన ఉర్సు ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖదీర్ షా ఖాన్, షహీంష, మసూమ్ ఖాన్, అష్రఫ్, చందా ఇమామ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. దర్గా పరిసరాల్లో లైటింగ్ సదుపాయం కల్పించడంతో భక్తులకు సౌకర్యం కలుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సామాజిక, ధార్మిక కార్యక్రమాలకు మద్దతు ఇస్తూ ప్రజా అవసరాలను తీర్చడంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ముందుండటం అభినందనీయం అని నాయకులు తెలిపారు.

# విజయవంతమైన బడిబాట కార్యక్రమం.

## - విషయాలను విన్నవిస్తున్న గ్రామ సర్పంచ్ వి .కవిత బాలకృష్ణ.

## - విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించండి

**తొర్రూరు ప్రతినిధి ,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తుర్ గ్రామపంచాయతీలో బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కవితా బాలకృష్ణ హాజరయ్యారు వారితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు కూడా బడిబాట కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు బడిబాట కార్యక్రమంలో పాల్గొని తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో బదులుగా ప్రభుత్వ పాఠశాలలోని చేర్పిస్తామని హామీ ఇచ్చారు .గతంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన సరిగా లేదని ఆలోచనతో అలాగే వసతులు లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం జరిగిందని ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రైవేటు పాఠశాలలకు పంపించాలంటే బస్సు ప్రమాదాలు జరుగుతున్నాయని విద్యార్థిని విద్యార్థులు కొంత భయభ్రాంతులకు గురవుతున్నారని విద్యార్థులు తిరిగి ఇంటికి చేరుకునే వరకు తల్లిదండ్రులకు బాధగా ఉందని దారిలో కానీ విద్యాలయంలో కాని ఏమైనా ఇబ్బందులు ఎదురవుతాయి వారిని చూసేవారు లేక ఇబ్బందులు పడాల్సిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు .ప్రస్తుతం సంవత్సరంలో విద్యార్థులను గ్రామ పాఠశాలలోని చేర్పిస్తామని గ్రామ సర్పంచ్ కు గ్రామస్తులు కొందరు హామీ ఇచ్చారు. ఈ విషయం విన్న గ్రామ సర్పంచ్ తో పాటు ఉపాధ్యాయులు కూడా ఆనందం వ్యక్తం చేశారు.





# కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం



**కరీంనగర్ జిల్లా మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని హోటల్ మహతి కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ రక్షణ సేనటిఆర్ఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఈరోజు జరిగింది. తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా సంస్థాగత బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో తెలంగాణ రక్షణ సేనటిఆర్ఎస్‌ను గ్రామ, మండల స్థాయిలో మరింత పటిష్టం చేయాలని నాయకులు నిర్ణయించారు. అలాగే రానున్న నెల రోజులపాటు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "జెండా పండుగ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామంలో రెండవ సిసి కెమెరా ఏర్పాటు.

## • త్వరలో మిగిలిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం: సర్పంచ్ కవితా బాలకృష్ణ వెల్లడి





**తొర్రూరు ప్రతినిధి,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాలలోకి ఈ మధ్యకాలంలో గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాలలో సందర్శిస్తున్నారని గ్రామ ప్రజలు కొందరు విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. గత కొంతకాలం నుండి పోలీసు అధికారులు కూడా గ్రామాలలో గంజాయి వ్యవస్థ నడుస్తుందని అరికట్టాలంటే సీసీ కెమెరాలు గ్రామాలలో ఏర్పాటు చేస్తేనే అన్ని రకాల గ్రామస్తుల కానీ అధికారులు కానీ గ్రామంలోకి ఎవరు వస్తున్నారు అని తెలుసుకునే విధంగా వీలు పడుతుందని అన్నారు. సీసీ కెమెరాలు పై గ్రామస్తులకు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు కూడా పలుమార్లు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి వాటి ఉపయోగాలు ఎలా ఉంటాయని విన్నవించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తుర్ గ్రామపంచాయతీలో ప్రస్తుతం రెండవ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఒకటి ప్రధాన రహదారి బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేయగా గురువారం మరొక సీసీ కెమెరా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందని మిగతా సీసీ కెమెరాలు త్వరలో రానున్నాయని వాటిని కూడా గ్రామాలలో ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని సర్పంచ్ కవిత బాలకృష్ణ పేర్కొన్నారు .గ్రామంలోకి ఎవరైనా అపరిచయ వ్యక్తులు సంచరిస్తున్నట్లు తెలిస్తే గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని వారు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు కొందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరా వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వారి మనసులోని భావాన్ని వెళ్ళబుచ్చారు.

# ఖురేషి కమ్యూనిటీతో పోలీసుల సమావేశం



**సత్తుపల్లి, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మత సామరస్యాన్ని కాపాడటం, శాంతిభద్రతలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఏసీపి వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సత్తుపల్లి ఖురేషి కమ్యూనిటీ ప్రతినిధులు, వ్యాపారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం సత్తుపల్లిలో నిర్వహించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, చట్టాన్ని ఎవరూ కూడా చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పశువుల అక్రమ రవాణాను కఠినంగా నిరోధిస్తామని, నిబంధనలకు విరుద్ధంగా జంతువులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పశువుల రవాణాకు అవసరమైన చట్టపరమైన పత్రాలు, వెటర్నరీ డాక్టర్ల ధృవీకరణ పత్రాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. జంతువుల వధ తర్వాత వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో సండ్ర





**సత్తుపల్లి, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణంలోని అయ్యగారిపేట భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన నారాయణ సేవ (అన్నదానం) కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య కు ఆలయ పురోహితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శేషావస్త్రం కప్పి సత్కరించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్య భక్తులతో కలిసి నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రాంత ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో పోలీసుల సమావేశం




**పెనుబల్లి, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రానున్న బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని సిఐ ముత్తులింగం అన్నారు. గురువారం వియం బంజర పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, మసీదు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాలు వియం బంజర పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశాల్లో సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా చూడాలని పోలీసులు ముస్లిం పెద్దలను కోరారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు లోబడి, సరైన ధృవీకరణ పత్రాలతో మాత్రమే జంతువులను తరలించాలని సూచించారు. గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే బలి ఇవ్వాలని సూచించారు. అదేవిదంగా జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగించాలని, శుభ్రత పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆర్థిక సహాయం

**రామన్నపేట మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో లిఆవనగంటి అంజయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి దశదినకర్మ ఖర్చుల నిమిత్తం గ్రామ సర్పంచ్ లిఇడం రాధా శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈడం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఈడెం శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం పిట్ట మహేందర్ రెడ్డి వార్డు సభ్యులు నకరికంటి నరేష్ మరియు పాశం సతీష్ రెడ్డి ఎడ్ల కృష్ణారెడ్డి ఆవన గంటి లింగస్వామి ఆవనగంటి మహేష్ ఆవనిగంటి బిక్షం పర్ణ లచ్చిరెడ్డి పాల్గొన్నారు.




# కేడీ ట్రైలర్ విడుదల

ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

## కురుప్ప విడుదలకు ముందే ఇబ్బందులు

### చివరి నిముషంలో షోలు రద్దు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో




అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్ చేశారు.



## మైసా కోసం ర ష్మిక ప్రత్యేక ట్రైనింగ్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో

అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

------




## దర్శకుడిగా మారుతున్న హీరో రామ్...

23వ చిత్రంతో దర్శకుడిగా అదృష్టాన్ని పరీక్షించుకోనున్న వైనం ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని దర్శకుడిగా మారనున్నారు. 'దేవదాసు' చిత్రంతో హీరోగా రామ్ ప్రయాణం మొదలైంది. తనదైన నటన, చలాకీతనంతో, అదిరిపోయే డ్యాన్సులతో అభిమానులను సంపాదించుకున్నారు. రెండు దశాబ్దాల పాటు కెమెరా ముందు మ్యాజిక్ చేసిన రామ్ ఇప్పుడు మెగా ఫోన్ పట్టుకోనున్నారు. రామ్ హీరోగా నటిస్తున్న తదుపరి చిత్రంలో అభిమానులకు అదిరిపోయే వార్త సిద్ధమైంది.హీరోగా తన 23వ చిత్రానికి రామ్ స్వయంగా దర్శకత్వం వహించనున్నాడు. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన రేపు శుక్రవారం ఉదయం 10:08 గంటలకు అట్టహాసంగా వెలువడనుంది. తాను దర్శకుడిగా మారనున్నట్లు రామ్ రేపు అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది తన డ్రీమ్ ప్రాజెక్టు కావడంతో, ఆయనే దర్శకత్వం చేయాలనుకుంటున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సామ్ సీఎస్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయ్యాక, తర్వాత రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అభిమానులు రేపు రామ్ అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.


## పెద్ది క్రేజ్ పెంచేలా ప్రమోషన్స్

### ముంబైలో ఒకటి..భోపాల్‌లో మరో ఈవెంట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను అమాంతం పెంచగా.. ఇప్పుడు మేకర్స్ ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు. 'పెద్ది' కోసం భారీ స్థాయిలో జాతీయ ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ఎ÷–లాన్ చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ లాంచ్‌ను కేవలం సినిమా ఈవెంట్‌గా కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రచార కార్యక్రమంగా మలచాలని చిత్రబృందం భావిస్తోంది. జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా ఎ÷–లాన్ చేస్తున్నట్లు




సమాచారం. ఇక ట్రైలర్ లాంచ్‌తో ప్రమోషన్స్ ఆగిపోవడం లేదు. సినిమా కథలోని భారతీయ మూలాలను సెలబ్రేట్ చేసేలా మేకర్స్ మే 23న భోపాల్‌లో ప్రత్యేక సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. 'హార్ట్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన భోపాల్‌లో ఈ వేడుకను అత్యంత వైభవంగా ఎ÷–లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ప్రధాన ఆకర్షణగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంగీతం అందిస్తున్న రెహమాన్ స్వయంగా వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. 'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో ప్రత్యేక మ్యూజికల్ ప్రెజెంటేషన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. రెహమాన్‌తో పాటు పలువురు ప్రముఖ గాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రైరై రారా' పాటలు సోషల్ మీడియాలో భారీ స్పందన తెచ్చుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ మాస్ లుక్, ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు పాన్ ఇండియా స్థాయిలో రెస్పాన్స్ రావడంతో సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రానికి బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తుండగా, వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## విరోష్ జోడీ..యాడ్‌కు విశేష స్పందన

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. అభిమానులు ప్రేమగా 'విరోష్' అని పిలుచుకునే ఈ జంట తాజాగా కలిసి చేసిన ఎయిర్‌బీఎన్‌బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రికార్డు స్థాయిలో స్పందన అందుకుంటోంది. ఈ యాడ్ పోస్టుకు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లైక్స్ సాధించిన యాడ్ పోస్టుల్లో ఇది రెండో స్థానంలో నిలిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. మొదటి స్థానంలో కూడా విజయ్–రష్మిక జంటే ఉండటం అభిమానులను మరింత ఆనందం కలిగిస్తుంది. గతంలో ఈ జంట కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ సోషల్ మీడియాలో భారీ రికార్డులు సృష్టించింది. ఆ యాడ్ పోస్టుకు 11.5 మిలియన్లకు పైగా లైక్స్ రావడంతో పాటు 100 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కాయి. అప్పట్లో అది సోషల్ మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టులతో పోలిస్తే.. విజయ్–రష్మిక యాడ్స్‌కు ఎక్కువ రెస్పాన్స్ రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థాయి స్పందన రావడానికి ప్రధాన కారణం వీరిద్దరికీ ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'లో రష్మిక మందన్నతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక రష్మిక మందన్న కూడా వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్‌లో షాహిద్ కపూర్‌తో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తుండగా, తెలుగులో 'మైసా' చిత్రంలో కనిపించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో వరుస అవకాశాలు అందుకుంటూ ఆమె కెరీర్ దూసుకెళ్తోంది.